తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 93 పేజీలు : 10+4 వెల : 6.50


రష్యా అధ్యక్షుడు
**పుతిన్ హత్యకు కుట్ర!**

5లో

'మహా' వ్యవసాయ కమిటీ
**ఎన్నికల్లో షిండేకు షాక్**

# త్వరలో వార్డు పాలన



బుధవారం కొత్త సచివాలయంలో పురపాలక శాఖపై అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి కెటిఆర్

## పాలన వికేంద్రీకరణతో పౌరులకు మరింత వేగంగా సర్వీసులు

## ఈ నెలాఖరున వార్డు కార్యాలయాలు ప్రారంభం: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మే 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో వార్డు పాలన వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్దం చేస్తుందని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు స్పష్టం చేశారు. బుధవారం నూతన సచివాలయంలో మంత్రి కెటిఆర్ పురపాలక శాఖపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పాలన వ్యవస్థను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలపై పురపాలక శాఖ ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డు పాలన వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వ ఆలోచన విధానాన్ని, లక్ష్యాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజలకు పరిపాలన ఫలాలు అందించాలన్న ఒక ఉన్నత లక్ష్యంతో ఏర్పాటయిందని, ఈ దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పరిపాలనను వికేంద్రీకరించి, నూతన జిల్లాలను, రెవెన్యూ డివిజన్లను మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు నూతన పురపాలికలను, గ్రామపంచాయతీలను కూడా ఏర్పాటు చేసి ప్రజల ఇంటి ముందుకే పరిపాలన పరిపాలన ఫలాలను తీసుకెళ్లే ప్రయత్నంతో ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశ్యంతో వార్డు పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. నూతనంగా ≫2



## హస్తినకు సిఎం, మంత్రులు

### ఉదయం ఢిల్లీలో బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే3:** దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమైన బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఐదు అంతస్తుల్లో నిర్మితమైన ఈ భవనాన్ని గురువారం మధ్యాహ్నం 1.05 గంటలకు బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల ≫2



## ఫస్ట్ సిటిజన్‌నూ పిలవరా?

### సెక్రటేరియట్ వివాదంపై గవర్నర్

### దేశాధినేతనైనా కలవొచ్చు కానీ, ఈ రాష్ట్ర సిఎంను కలవలేం..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే3:** రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మరోసారి తీవ్రంగాస్పందించారు. అభివృద్ధి అంటే ఒక్క కుటుంబం కోసం కాదని... అందరూ అభివృద్ధి చెందాలన్నారు. జీ-20 సమావేశాల్లో భాగంగా బుధవారం ≫2

## నవంబర్,డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే3:** షెడ్యూల్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నవంబర్,డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత,ఓటరు జాబితా సంబంధిత అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో షెడ్యూల్ ≫2

## స్కూళ్లలో వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణి

### 24 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం: విద్యా మంత్రి సబిత



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో వర్క్బుక్స్, ఉన్నత పాఠశాలల్లో నోటు పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందించాలని నిర్ణయించినట్లు విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. వీటిని పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అందించాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసి ఇందులో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. వీరి అధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫామ్‌లను అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటికి తల్లిదండ్రులను కూడా అహ్వానించాలన్నారు. కాగా రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులందరికీ బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలను అందిచాలని చెప్పారు. గత సంవత్సరం పాఠ్య పుస్తకాల పంపిణీ నిమిత్తం 132 కోట్ల రూపాయలను ఖర్చు చేయగా, రానున్న విద్యా సంవత్సరంలో 200 కోట్ల రూపాయలను వినియోగించడం జరుగుతుందన్నారు. మన ఊరు, మన బడిలో చేపట్టిన పనులను జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# 10 కాదు.. 30 వేలు ఇవ్వాలి

### రైతులకు పరిహారంపై అవగాహన పెంచాలి

### చేతికొచ్చిన పంటలు నీళ్లపాలై రైతులు అల్లాడుతున్నారు

### నిర్ణీత వ్యవధిలో కొనుగోలు ప్రారంభిస్తే నష్టం తగ్గేది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



బుధవారం సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అనంతరం మీడియాతో బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, మే 3, ప్రభాతవార్త:** ఎన్నికల సంవత్సరం ఇది.. కనీసం నష్టపోయిన రైతులను ఇప్పుడైనా ఆదుకో.. పాప పరిహారం చేసుకోవాలని బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ కెసిఆర్‌కు హితవు పలికారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం నాగంపేట తదితర ప్రాంతాలలో వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ నూతన సచివాలయ భవన ప్రారంబోత్సవం సందర్భంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేలో, 40 వేల రూపాయల సాయం చేసే ఫైల్‌పై కెసిఆర్ సంతకం చేస్తాడమో అనుకున్నామని కానీ అవేమీ చేయకుండ రైతులను మోసం చేసాడని మండిపడ్డారు. ప్రశ్నించే వాళ్లను వాడు వీడు అంటూ సంబోదిస్తున్నాడని కెసిఆర్‌కు అహంకారం తలకెక్కిందని విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి ముందు కెసిఆర్ బతుకెందో మాకు తెలుసునని అధికారం ఉందని అహంకారం, వేల కోట్ల అక్రమంగా సంపాదించాననే మదంతో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా...అనే ≫2




